క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



అలంపూర్: కర్నూలులోని క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే విజయుడు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. అలంపూర్ మున్సిపాలిటీకి చెందిన వెంకటేశ్వర్లుకు రూ.18 వేలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రఘురెడ్డి, శేఖర్, పెద్దమోక్తార్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ భూమిని ప్లాట్లుగా మార్చొద్దు



ధరూరు: మండలంలోని నీలహళ్లి గ్రామంలోని దేవాదాయ శాఖకు చెందిన భూమిని ప్లాట్లుగా చేయొద్దని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 355లోని 5 ఎకరాల 16 గుంటల ఆంజనేయస్వామి ఆలయ ఇనాం భూమిని కొందరు కబ్జా చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు మునెప్ప, మల్దకల్, సుభాష్, రామకృష్ణ, జగదీష్, చిలుక మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవులు వినియోగించుకోవాలి



ధరూరు: దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ సీసీ నవీన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో కిశోర బాలికలు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆరోగ్యం, భద్రత ఎంతో ముఖ్యమన్నారు. ఫోన్‌కు ఎడిక్ట్ కాకుండా చూసుకోవాలన్నారు. పిల్లలు ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టిసారించాలని సూచించారు. పౌష్టికాహార సాధికారత, భద్రత, ఆరోగ్యంపై కిశోర బాలికలకు వివరించారు. కార్యక్రమంలో కిశోర బాలికలు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



గట్టు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీస్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గైనకాలజీ, జనరల్ మెడిసిన్, పీడీయాట్రిక్స్, జనరల్‌సర్జన్, ఆర్థోపెడిక్, ఆఫ్తామాలజీ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 305 మందికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రమేష్, డాక్టర్ సూర్యప్రకాష్, సిబ్బంది వెంకటాద్రినాయుడు, వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఎక్స్‌లెన్స్ అవార్డు



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రవిశంకర్ హైదరాబాద్‌లో శారద ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహించిన నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. గురువారం ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సినీ నటుడు రఘు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఉపాధ్యాయుడిని అభినందించారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

మానవపాడు: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ చంద్రకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాల ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ధరూరులో కాత్యాయనిదేవిగా



శాంతినగర్‌లో..



మల్దకల్‌లో..

కరుణించు.. కాత్యాయని



శాంతినగర్‌లో అమ్మవారిని దర్శించుకొంటున్న భక్తులు



ఉండవెల్లి గాంధీనగర్‌లో..



అమరవాయిలో పూజలు చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం నవరాత్రుల నాల్గవ రోజు అమ్మవారు కాత్యాయని రూపంలో పూజలందుకున్నారు. భక్తులు కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు చేశారు.

- ధరూరు మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో కోటయూత్ ఆధ్వర్యంలో అమ్మవారిని కాత్యాయని రూపంలో అలంకరించారు. కుంకుమార్చన, కలశ పూజ, గణపతిపూజ, బిల్వార్చన వంటి పూజా క్రతువులు నిర్వహించారు.
- అయిజ మున్సిపాలిటీలో, మండలంలోని భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
- మానవపాడు మండలంలోని అమరవాయిలో కాత్యాయనిదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. నవదుర్గల్లో ఆరో అవతారం నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు.
- ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పి ంచారు.
- శాంతినగర్‌లోని కోయిల్‌దిన్నె రోడ్డులో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో త్రిపురసుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమార్చన, లలిత త్రిశతి పుష్పార్చన పూజలు చేశారు. పల్లకి సేవ అనంతరం పుష్పార్చన, మహా మంగళ హారతినిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ రావూరి సురేష్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.
- ఇటిక్యాల మండలంలోని పెద్దదిన్నె వేంకటేశ్వర స్వామి ఆలయంలో కాత్యాయనిదేవి అలంకరణ, చాగాపురం భవానీయూత్, షాబాద్ శివాజీయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.
- మల్దకల్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, మార్కండేయస్వామి ఆలయం, ఆదిశిలా క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, వెంకటేష్, సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- ఉండవెల్లి మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్పస్వామి ఆలయం, కంచుపాడు గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ఉండవెల్లి అయ్యప్పస్వామి ఆలయంలో..



అయిజలో..



పెద్దదిన్నె వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

‘ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి ’

గద్వాల: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పార్టీని ఫిరాయించి అసెంబ్లీ స్పీకర్‌ను, ఓట్లు వేసిన గద్వాల నియోజకవర్గ ప్రజలను ఉద్దేశపూర్వకంగా మోసారని బీఆర్‌ఎస్ నాయకుడు విజయ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్పీ శ్రీనివాస్ రావుకు ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నట్లు వస్తున్న అంశాలపై విచారణ చేపట్టి కేసు నమోదు చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రామ్‌కుమార్, కృష్ణ, పాండు పాల్గొన్నారు.

పురపాలికల్లో స్వచ్ఛత పాటిద్దాం



అలంపూర్‌లో స్వచ్ఛతాహీ సేవా పనులు పరిశీలిస్తున్న కమిషనర్ శంకర్

అలంపూర్: పురపాలికల్లో స్వచ్ఛత పాటిద్దామని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. పట్టణంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టి శ్రీజోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట– ఏక్ సాత్ అనే నినాదంతో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లోని ఆయా వార్డుల ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్పీలు, వార్డు అధికారులు, కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇసుక అందించాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

అలంపూర్: ఇందిరమ్మ నిర్మాణాలకు సకాలంలో ఇసుక అందించాలని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి కోరారు. తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ శంకర్‌కు కేవీపీఎస్ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ, మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుక కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇసుక కొరత కారణంగా ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచినట్లు పేర్కొన్నారు. మీసేవ కేంద్రాల్లో ఇసుక అనుమతి కోసం చలానా కట్టిన సకాలంలో ఇసుక అందడం లేదన్నారు. ఇసుక అక్రమ వ్యాపారం చేస్తున్న వారు టిప్పర్ ఇసుకను రూ. 26 వేలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపించారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఇసుక కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు నాగరాజు, నరసింహ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లు బాగు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అలంపూర్: గ్రామీణ రోడ్లను మెరుగుపర్చాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు గ్రామస్తులు కోరారు. కర్నూలులోని నివాసంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడిని ఇటిక్యాల మండలం వావిలాల, శనగపల్లె గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. వావిలాల నుంచి శనగపల్లె వరకు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గుంతలతో రాకపోలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, చంద్రగౌడ్, గోకారి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య, నాయకులు రవిప్రకాష్, కిరణ్, రంగస్వామి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు.

కేవీపీఎస్ ప్రయాణంలో ఎన్నో విజయాలు



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

రాజోళి: కేవీపీఎస్ ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించి ప్రజలకు మేలు చేస్తున్నట్లు కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. కేవీపీఎస్ ఆవిర్భవించి అక్టోబర్ 2కు 28 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కుల వివక్షను దూరం చేసి, గ్రామాల్లో రెండు గ్లాసుల సిద్ధాంతాలను రూపుమాపిన ఘనత కేవీపీఎస్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా జయంతి ఘనంగా నిర్వహించాలని, పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆనంద్‌బాబు, రవి, దావీదు, రవి, దస్తగిరి, లక్ష్మన్న, దానమయ్య, తదిదరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కేసులో జైలుశిక్ష

- కేసు నమోదైన ఐదేళ్ల అనంతరం తీర్పు వెల్లడి

మల్దకల్: మరుగుదొడ్ల అక్రమ నిర్మాణంలో కేసులో నిందితులకు జైలుశిక్ష పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ నందికర్ తెలిపిన వివరాలు.. మండలంలోని కుర్తిరావులచెర్వుకు చెందిన హరిజన తిములమ్మ, పెద్ద బుచ్చన్న గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 46లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మరుగుదొడ్లు నిర్మించడంతో గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తహసీల్దార్ మీర్‌అజాంఅలీ 27 ఫిబ్రవరి 2020న మల్దకల్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ కోర్టులో గురువారం అక్రమ నిర్మాణం చేపట్టినట్లు రుజువు కావడంతో తిములమ్మ, పెద్దబుచ్చన్నలకు రూ.500ల జరిమానాతో పాటు ఐదురోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి కళ్యాణచక్రవర్తి తీర్పు వెల్లడించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

దీన్‌దయాళ్ ఆశయాలు కొనసాగిద్దాం



జిల్లా కేంద్రంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

గద్వాలటౌన్/అలంపూర్/గట్టు/రాజోళి/అలంపూర్‌రూరల్/శాంతినగర్: పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగిద్దామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు శరత్‌బాబు అన్నారు. అలంపూర్ పట్టణంలో ఆయన జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నాగమల్లయ్య, వినీత్, మద్దిలేటి, నరేష్, సత్యారెడ్డి, వెంకటస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

- పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీ డీకే అరుణ పూలమాల వేసి నివాళులర్పించారు. మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుంటూ వారి ఆశయాలను నెరవేర్చేందుకుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామాంజనేయులు, బండల వెంకట్రాములు, అక్కల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.
- పండిట్ దీన్‌దయాళ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్ప అన్నారు. గట్టులో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వీరశేఖర్‌గౌడ్, నర్సింహులుగౌడ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.
- బీజేపీ ఆలోచనలకు బలమైన పునాది వేసి, విలువలతో కూడిన రాజకీయాలను భవిష్యత్ తరాలకు అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ రాజోళి మండల అధ్యక్షుడు శశికుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవిందురాజులు, రాజేష్, తిరుమలేష్, వెంకటేష్, రాజశేఖర్ తదిదరులు పాల్గొన్నారు.
- పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా అలంపూర్ మండలంలోని క్యాతూరు పీహెచ్‌సీని జిల్లా కౌన్సిల్ మెంబర్ రంగస్వామి సందర్శించారు. వైద్య స సేవలపై సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలొ నాయకులు దానారెడ్డి, సాయిబాబ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అని బీజేపీ నాయకులు అన్నారు. వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్‌లో దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జేజేలు పలికారు. కార్యక్రమంలో మధుసూదన్‌గౌడ్, పైపాడు వెంకటేశ్వర్లు, పరుశరాముడు, అయ్యారాజు, మనోహర్, శ్రీనివాసులు, రాఘవేంద్ర, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి తరలించొద్దు



అలంపూర్/ఉండవెల్లి: ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించిన ప్రయాణికులను నడపొద్దని ఉండవెల్లి ఎస్‌ఐ శేఖర్ సూచించారు. ఉండవెల్లి మండల కేంద్రం, పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద గురువారం పరిమితికి మించి కూలీలతో వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. పరిమితికి మించి కూలీలను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రీడలకు నోచుకోని ప్రాంగణాలు



కలుకుంట్లలోని క్రీడా ప్రాంగణంలో దర్శనమిస్తున్న పిచ్చిమొక్కలు, కట్టేసిన పశువులు

- వసతులు లేక యువత క్రీడలకు దూరం
- నిరుపయోగంగా గ్రామీణ క్రీడా ప్రాంగణాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

మానవపాడు: ఒక వైపు ప్రభుత్వం ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో మండలస్థాయి నుంచి పోటీలను నిర్వహించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేస్తున్నా.. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో వెనకడుగు వేస్తుందని గ్రామీణ క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. రూ.లక్షలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన ప్రాంగణాలు వృథాగా మారుతున్నాయని క్రీడాకారులు వాపోతున్నారు.

రూ. లక్షల్లో పెట్టుబడి

గ్రామీణ క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు కోర్టులు ఏర్పాటు చేసి క్రీడా సామగ్రి అందజేసింది. ఒక్కో మైదనానికి కనిష్టంగా రూ.లక్ష నుంచి గరిష్టంగా రూ.2 లక్షల వరకు ఖర్చు చేసింది ప్రభుత్వం. కానీ గ్రామాలకు దూరంగా, పాఠశాలల్లో ఏర్పాటు చేయడంతో అవికాస్తా నిరుపయోగంగా మారాయి. వసతులు లేక పిచ్చి మొక్కలు మొలిచి, మరికొన్ని చోట్ల బోర్డులు మాత్రమే దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల వాహనాలు, యంత్రాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలాలుగా ఉపయోగిస్తున్నారు.

నిర్వహణ శూన్యం

అలంపూర్ నియోజకవర్గంలోని 8 మండలాల్లో 124 గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ప్రాంగణాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలు పట్టించుకోకపోవడంతో ప్రాంగణాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

పరికరాలు కరువు

గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో పరికరాలు లేక వాటిని వినియోగించడానికి వీలు లేకుండా పోయింది. మైదానాలను కేవలం తూతూ మంత్రంగా ఏర్పాటు చేసి వదిలేశారు. యంత్రాలు కూడా పలుచోట్ల తుప్పుపట్టి వృథాగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి తేవాలని గ్రామీణ క్రీడాకారులు కోరుతున్నారు.



అమరవాయిలో పాఠశాలలో నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

గాలికొదిలేశారు



క్రీడా ప్రాంగణాలను గాలికొదిలేశారు. తూతూ మంత్రంగా పాఠశాలల్లో, గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేశారు. క్రీడా సామగ్రి కూడా అందుబాటులో లేదు. ప్రభుత్వం చొరవ చూపి ప్రాంగణాలను అందుబాటులోకి తేవాలి.

– రవికుమార్, క్రీడాకారుడు, చెన్నిపాడు

సమస్యలు పరిష్కరిస్తాం

క్రీడా ప్రాంగణాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం. క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గతంలో క్రీడాకారులకు వివిధ రకాల కిట్లను అందించాం. క్రీడా మైదనాలను అందుబాటులోకి తీసుకొచ్చేల కృషి చేస్తాం.

– రాఘవ, ఎంపీడీఓ, మానవపాడు